


# మనం
## కడప | అన్నమయ్య


### ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

వివరాలు 4లో










# చమర్తి ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**హత్యరాల పుణ్యక్షేత్రంలో మహా రుద్రాభిషేకం**

**పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం, నగదు పురస్కారాలు అందజేత**

**పేదలకు అన్నా క్యాంటీన్ నందు ఉచిత భోజనం**

రాజంపేట మనం న్యూస్ ఏప్రిల్ 20

తెలుగుజాతి గర్వించదగ్గ విజినరీ నాయకుడు చంద్రబాబు గారు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని,గత విధ్వంసకర వైసిపి పాలనలో వెనక్కు మరలిపోయిన వివిధ అంతర్జాతీయ కంపెనీలను మరల ఆంధ్ర రాష్ట్రానికి తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు చూపడంతో పాటు రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్ గా నిలబెడుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు గారి 76వ పుట్టినరోజు సందర్భంగా చమర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా రాజంపేట పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జగన్మోహన్ రాజు బట్టలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా పారిశుద్ధ్య సేవలో విశేషంగా సేవలు అందించిన వారిని గుర్తించి వారికి నగదు ప్రోత్సాహకాలు చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు.



అంతకుముందు చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ ప్రజాసేవలో ఉద్ధరించాలని కోరుతూ హత్యరాల మహా పుణ్యక్షేత్రం నందు రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలను జగన్మోహన్ రాజు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

అనంతరం స్థానిక అన్నా క్యాంటీన్ నందు పేదలకు ఉచితంగా భోజనం ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చంద్రబాబు దార్శనికత,నారా లోకేష్ కృషి, పవన్ కళ్యాణ్ కరిష్మా మోదీ అండతో 15 ఏళ్ల పాటు కూటమి అధికారంలో ఉంటూ రాష్ట్రాన్ని దేశంలోని అభివృద్ధి సంక్షేమంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని అన్నారు.

అదేవిధంగా వయసును సైతం లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నుండి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ జీవించాలని చమర్తి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర/పార్లమెంట్/ నియోజకవర్గ/ మండల/ మార్కెట్ కమిటీ చైర్మన్లు / సింగల్ విండో చైర్మన్లు/ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కోదండరాముని సన్నిధిలో డిఐజి


**ముత్యాల తలంబ్రాలు, ప్రసాదాలతో సత్కారం**

ఒంటిమిట్ట, ఏప్రిల్ 20(మనం న్యూస్) కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ అర్చకులు ముత్యాల తలంబ్రాలు ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర అధికారిక దేవస్థానంలో జరిగిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణలో పోలీసులు పోషించిన పాత్రకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు సూచనల మేరకు ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు కలిసి డిఐజి కోయ ప్రవీణ్‌ను ప్రత్యేకంగా కలిసి, స్వామివారి ముత్యాల తలంబ్రాలు, పవిత్ర ప్రసాదాలను అందజేశారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రాల నడుమ కోయ ప్రవీణ్‌కు ఆశీర్వచనాలు అందించారు. డిఐజి కోయ ప్రవీణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భక్తుల సేవలో భాగంగా తమ బాధ్యతలను నిర్వర్తించడం గౌరవంగా భావిస్తున్నామని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయడం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సమయంలో వేలాదిమంది భక్తులు తరలివచ్చినప్పటికీ శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించడం పోలీసుల కృషి ఫలితమని పేర్కొన్నారు. భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో పోలీసులు చూపిన అప్రమత్తత వల్ల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. ఆ సేవలకు గుర్తింపుగా స్వామివారి ఆశీస్సులు అందజేయడం ఆనందంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట యువ నాయకుడు లోకేష్ రాజు, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,ఎస్వి రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు, ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జీ, ఈశ్వరయ్య,లోకేష్ ధర్మరాజు,శ్రీనివాసరాజు, శరత్రాజు, శ్రీనివాసులురెడ్డి , ఎంపిటిసి భా, రామ్మూర్తి రెడ్డి, జలగం బాలకృష్ణ ,మధుసూదన్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ ప్రతినిధులు పాల్గొని, డిఐజి కోయ ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్దే జనసేన లక్ష్యం: యల్లటూరు







రాజంపేట మనం మనం ఏప్రిల్ 20: కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, రాచగుడిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొని రోడ్లను ప్రారంభించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయించి రూ.84లక్షల నిధులతో నిర్మించబడిన వివిధ సిమెంట్ రోడ్లను రాచపల్లి గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, బాణసంచా, డప్పులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసి సిమెంట్ రోడ్ల నిర్మాణం సాధ్యమైనందుకు యల్లటూరు శ్రీనివాసరాజుకి గ్రామపెద్దలు, ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు, ప్రభాకర్ రాజు (మాజీ సింగల్ విండో),నంది మండలం సుధాకర్ రాజు, పందేటి సురేష్‌రాజు, ముప్పాల నరసింహ రాజు, పుప్పాల జగన్మోహన్‌రాజు, సంగరాజు హరి కుమార్ రాజు, ముప్పావల సుబ్బరామరాజు, జి.ప్రహ్లాద రాజు, గాదిరాజు సతీష్ రాజు, కొండూరు రవిచంద్ర రాజు, గరిచెర్ల వెంకట సుబ్బరాజు, యల్లటూరు చిన్ని కృష్ణం రాజు, పి చంద్రశేఖర్ రాజు (డీలర్), ఎం .లక్ష్మీనారాయణ రాజు, ముప్పాల వెంకటరామరాజు, రవికుమార్ రాజు కొండూరు రవికుమార్ రాజు, నంది మండలం శివరాజు, పందేటి వెంకట సుబ్బరాజు ,నంది మండలం శంకరయ్య, సి. కేసులు, చౌడయ్య, సుబ్బరాయుడు, అయ్యవారయ్య, యల్లటూరు శివరామ రాజు,షబ్బీర్ అహ్మద్, సమ్మెట శివప్రసాద్ ,అన్నం నాగేంద్ర, పివిఆర్ కుమార్ ,వినోద్ వర్మ , పిచ్చయ్య నాయుడు ,పూల లక్ష్మీనరసయ్య , ఆకుల చలపతి, లక్ష్మీ పతి రాజు, పత్తి నారాయణ, శివశంకర్ రాజు, ప్రసాద్ , సూరి పాల్గొన్నారు.

# అభివృద్ధి దార్శనికుడు... ప్రజాసేవకు ప్రతిరూపం..





సుండుపల్లి మనం న్యూస్ ఏప్రిల్ 20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదినం సందర్భంగా సుండుపల్లె టిడిపి కార్యాలయంలో చప్పిడి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని సందర్శించి, కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు చప్పిడి మహేష్ నాయుడు, చప్పిడి రమేష్ నాయుడు గార్ల ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా వేడుకలు అమర హాస్పిటల్ (తిరుపతి) వారి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం. ఉచిత వైద్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ ప్రజలకు అవసరమైన ఆరోగ్య సలహాలు

సేవా కార్యక్రమంగా ప్రత్యేక ఏర్పాట్లు

చంద్రబాబు నాయుడు గారి జన్మదినం అంటే... ఇది కేవలం వేడుక కాదు..ప్రజాసేవకు, అభివృద్ధికి, సంకల్పానికి ప్రతీక! రాష్ట్రానికి కొత్త దిశ చూపిన మహానాయకుడికి ఘన నివాళి అర్పించే పర్వదినం. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ...

# వాహనాల వెంటపడి పరుగుపెట్టిస్తున్న వీధికుక్కలు

– గాయాలపాలవుతున్న చిన్నారులు, వాహనదారులు.

– ఐదు సం, బాలున్ని గాయపరిచిన పిచ్చికుక్క...



ముదునూరు, ఏప్రిల్, 20, (మనం న్యూస్): మండల వ్యాప్తంగా గ్రామాలలో వీధి కుక్కలు ప్రజలను తీవ్రభయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలోని యామవరం గ్రామంలో ఆదివారం రాత్రి పిచ్చికుక్క దాడిలో ఐదు సంవత్సరాల పిల్లవాణ్ణి తీవ్రంగా గాయపరిచి మరో ఇద్దరిపై దాడి చేసినట్లు స్థానికుల పేర్కొన్నారు. గ్రామాలలో సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తర్వాత పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతు న్నారు. గ్రామాలలో వీధి కుక్కలపై పరిశీలించి వీధి కుక్కల వలన సమస్యలు తలెత్తకుండా పూర్తిగా నిర్మూలించే విధంగా అధికారులు స్పందించాలని కోరారు.

## సీఎం జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

### ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులు



ముద్దనూరు, ఏప్రిల్, 20, (మనం న్యూస్): పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవనంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బిరామిరెడ్డి పాల్గొని టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువకులు రక్తదానం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని చంద్రబాబును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చింత శివరామిరెడ్డి, అబ్దుల్ ఖాదర్,రంగారెడ్డి సుమన్ యాదవ్, పురుషోత్తం, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం వాటిల్లకుండా జాతర జరుపుకోవాలి: డిఎస్పి కే.ఎన్ మూర్తి



చిట్వేలి ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి: శాంతి భద్రతలకు విఘాతం వాటిల్లకుండా మంచి వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలని రేణిగుంట ఇన్చార్జి డిఎస్పి కే.ఎన్ మూర్తి సూచించారు. చిట్వేలి జాతరలో పోతురాజు సమస్యపై రైల్వేకోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతులరాజు సమస్యపై గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చిట్వేలి టౌన్ పరిధిలోని పాత చిట్వేలి, బ్రాహ్మణ వీధి, సింగమాల వీధి, మరియు ఇతర వర్గాల పెద్దలు హాజరయ్యారు. తదుపరి డిఎస్పి కే.ఎన్ మూర్తి మాట్లాడుతూ గ్రామస్తులు పరస్పరం కలిసిమెలిసి శాంతి భద్రతలను కాపాడుకుంటూ రంగమ్మ జాతరను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి గొడవలు లేకుండా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని హెచ్చరించారు. అలాగే జాతర సందర్భంలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఆయన తెలియజేశారు. చిట్వేలీ బ్రాహ్మణ వీధి, సింగమాల వీధి, పాత చిట్వేలి, ఇతర గ్రామస్తులు కలిసిమెలిసి ఎటువంటి గొడవలు లేకుండా జాతర జరుపుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, చిట్వేల్ టౌన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## అంబులెన్స్‌లోనే మగ శిశువుకు జన్మనిచ్చిన తల్లి

ముద్దనూరు, ఏప్రిల్, 20, (మనం న్యూస్ ):
మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ ఓబులమ్మ కు ఆదివారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ మహిళలను వైద్యశాలకు తీసుకు వెళుతుండగా పురిటి నొప్పులు తీవ్రమవడంతో 108 సిబ్బంది అంబులెన్స్ లోనే ప్రసవం చేసినట్లు పేర్కొన్నారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వివరించారు.



# ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు







రైల్వే కోడూరు, ఏప్రిల్ 20, మనం న్యూస్ : ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని రైల్వేకోడూరు నియోజకవర్గం లో కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి కేక్ కటింగ్ మరియు బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నిర్వహించిన బైక్ ర్యాలీ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వం వల్లే రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర పురోగతే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రైల్వే కోడూరు అన్న క్యాంటీన్ లో భోజనం చేసిన ముక్కా రూపానంద రెడ్డి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీమతి నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లకు ఒక రోజు ఖర్చు కోసం రూ. 76 లక్షల చెక్‌ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఉచిత భోజనం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్న క్యాంటీన్‌లో వేడుకలు నిర్వహించబడ్డాయి. రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు వారి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేస్తూ సేవా భావాన్ని చాటారు

# మా అధ్యక్షుడి ఆరోగ్యమే మాకు మహాభాగ్యం: ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్





రైల్వేకోడూరు, ఏప్రిల్ 20, మనం న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం వర్యులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని మృత్యుం జయ హోమంతో వేద పండితుల మంత్రోచ్చరణలతో మార్మోగిన రైల్వేకోడూరు భుజంగేశ్వర ఆలయం. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో రైల్వే కోడూరు శివాలయంలో సోమవారం ఉదయం 9గంటలపైన ప్రారంభమైన హోమం 5మండలాల జనసేన పార్టీ శ్రేణులు ఒకే సంకల్పంతో హోమ క్రతువు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవశ్రీధర్, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీమతి పగడాల వరలక్ష్మి మరియు సీనియర్ నాయకులు అందరు తమ అధినేత పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యం కాంక్షించి తిరిగి ఆయన పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిరంతర ప్రజాసేవలో ఉండేటట్లు ఆశీర్వదించాలని యాగంలో ప్రణమిల్లారు. ప్రధాన అర్చకులు యోగిస్వామి అధ్యక్షులవారి గోత్ర నామాలు నామం : కొణిదెల పవన్ కళ్యాణ్ గోత్రం : జనకుల రాసి : మకర రాశి నక్షత్రం : ఉత్తరాషాఢ...అని పలుకుతుంటే భక్తి శ్రద్దలతో జనసేన శ్రేణులు సంకల్పం తీసుకున్నారు. తాతంశెట్టి దంపతులు నాగేంద్ర, తులసి లు హోమ క్రతువు నిర్వహించారు. యాగ అనంతరం అందరికి అల్పాహారం వడ్డించడం జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంయుక్త, పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్ ,మాదాసు నరసింహ ,పసుపులేటి వెంకటరమణ ,నార్జాల దాశరధి, నల్లంశెట్టి యానాదయ్య ,కటికం నాగేంద్ర, పగడాల మణి ప్రసాద్, జిలకర మురళి, ఉత్తరాది శివకుమార్, మద్దూరి మన్మథ, కనుపర్తి శంకరయ్య ,తుపాకుల పెంచలయ్య, ఎర్రజన్న గారి చలపతి, దాది చంద్ర, అవినాష్ , మహంకాళి నాగేంద్ర , తాతంశెట్టి ప్రసాద్, సూర్యాల ధర్మయ్య, కొండయ్య గారి పల్లి మణి , అంకి శెట్టి మణి ,రాగిపాటి విజయ్, కొండేటి వెంకటరమణ, ఆరే సురేష్, గిద్దలూరి భాను, పెద్దంగారి సాయి,యర్రంశెట్టి హరిబాబు, గొబ్బూరు హరి,జిలకర మురళి,గుత్తి మోహన్, తులసీరామ్,బాల,హరి కటికంమణి, తదితరులు పాల్గొన్నారు

# గత ప్రభుత్వంలో నిలిచిపోయిన కూరగాయల మార్కెట్‌ను పూర్తి చేసేది మేమే:ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20: మనం న్యూస్ : ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సోమవారం స్థానిక శివాలయం సర్కిల్ లోని వైసీపి ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకుండా నిలిచిపోయిన పురపాలక మార్కెట్ నూతన కాంప్లెక్స్ నిర్మాణ పనులను భూమిపూజ చేసి పునః ప్రారంభించారు. పురపాలక కమీషనరు రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి కేవలం శిలాఫలకాలకే పరిమితమైందని, గతంలో కానీ, ప్రస్తుతం కానీ టిడిపి ప్రభుత్వమే అని వివరించారు. అనంతరం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నవరత్నాల పేరుతో అప్పులాంధ్ర ప్రదేశ్ గా మారిస్తే కూటమి పాలనలో సంక్షేమాంధ్ర ప్రదేశ్ గా మారిందని వివరించారు. కేవలం కుట్రపరితంగా చంద్రబాబు ను జగన్ జైలుకు పంపారన్నారు. అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజాసేవలో వుంటూ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ప్రస్తుతం కూరగాయల మార్కెట్ ఆధునీకరణ 51 కోట్ల రూపాయల కు చేరిందని, కానీ తాను గతంలో 3 కోట్ల రూపాయలకే ప్రతిపాదనలు పంపితే దాన్ని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, తదితరులు అడ్డుకొని, ప్రస్తుతం వారు కొంత వెనకేసుకున్నారని విమర్శించారు. ప్రజలు ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గమనించి ఓట్లేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చుల పుల్లయ్య, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వియస్ ముక్తియార్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పేట చంద్ర, నల్లబోతుల నాగరాజు, శ్రీనివాస్ ఆచారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్, రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబిబుల్లా, అధికార ప్రతినిధి ఘంటశాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి తలారీ పుల్లయ్య, జిల్లా టిఎన్టీయుసి అధ్యక్షుడు కుతుబుద్దీన్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, శివాలయం ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, డిడబ్ల్యూసి ఛైర్మన్లు సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కూటమిపార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ బలిజపల్లి గంగమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన డిఎస్పి



రైల్వేకోడూరు, ఏప్రిల్ 20, మనం న్యూస్ : రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక ఓ ప్రైవేటు భవనంలో సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు మరియు రేణిగుంట ఇంచార్జ్ డీఎస్పీ కే ఎన్ మూర్తి, రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సి .చంద్రశేఖర్, కోడూరు రూరల్ ఇన్స్పెకర్ శ్రీనివాసులు మరియు కోడూరు డిప్యూటీ తహసిల్దార్ రమణ, ఈవో శివశంకర్ రాజు, డాక్టర్ సాయి కుమార్, ఎలక్ట్రికల్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఫైర్ హెడ్ కానిస్టేబుల్ చంద్ర కలిసి కోడూరు బలిజ వీధిలోని గంగమ్మ టెంపుల్ కమిటి సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసి జాతర సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు శాంతి భద్రతలు గురించి చర్చించి కమిటీ సిబ్బం దికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది.

గంగమ్మ జాతర ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించవలసినదిగా కమిటీ సభ్యులు, పోలీసులు కోరడమైనది.






# అడవిలో ఆగని మంటలకు తక్షణమే స్పందించిన అటవీ శాఖ సిబ్బంది: ఆగిన మంటలు


చిట్వేలి ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలో గత రెండు రోజుల నుండి చింతల చిలక దగ్గర కొండపైన దగ్ధమవుతున్న మంటలు గురించి పత్రికల్లో వచ్చిన వెంటనే అటవీ శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి మంటలను పూర్తిగా ఆర్పి వేశారు సమర్థవంతమైన అధికారులు ఉంటే సమస్యల పైన స్పందించడం సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది అటవీ శాఖ సిబ్బంది స్పందించిన తీరుపై మండల వ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు మాట్లాడుతూ అన్ని రకాల చర్యలు తీసుకున్నామని అటవీ సంబంధిత గ్రామాల్లో

**మనం న్యూస్ వార్తకు స్పందన**

అవగాహన కల్పించామని రాపూర్ ఘాట్ రోడ్ లో వాహనదారులను నిలిపి అనేకసార్లు అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలియజేశారు. ఫేస్బుక్ లోను, ఇన్స్టాగ్రామ్ లోను, సోషల్ మీడియా లోను కూడా అడవుల యొక్క ప్రాముఖ్యత గురించి అడవుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించిన సంబంధిత సమాచారాన్ని పోస్ట్ చేశామని ఇలా అన్ని రకాలుగా ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని కానీ దురదృష్టం ఎక్కడో ఒకరో, ఇద్దరూ చేసిన తప్పిదమే ఇలాంటిదని వారు అన్నారు. సమస్య తెలిసిన వెంటనే రాత్రి రెండు గంటల వరకు అడవి ప్రాంతంలో ఉండి పూర్తిగా నిర్మూలించి తర్వాత రావడం జరిగిందని వారు తెలియజేశారు. ఏది ఏమైనాప్పటికీ చిట్వేలి మండలంలో అటవీశాఖ పనితీరు సమస్యను పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. అటవీ శాఖకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని 24 గంటలు అందుబాటులో ఉంటామని వారు తెలియజేశారు.

# శ్రీ సాయి వికాస్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







చిట్వేలి ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక శ్రీ సాయి వికాస్ విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యా సంస్థల అధ్యక్షురాలు తిరుమల రెడ్డమ్మ మాట్లాడుతూ ఇటువంటి వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. ప్రత్యేకించి ప్రీ ప్రైమరీ స్థాయి నుంచి ప్రైమరీ కి, ప్రైమరీ నుంచి సెకండరీ స్థాయికి మారుతున్న యు.కె.జి. ఐదవ తరగతి విద్యార్థులకు ఈ వేడుక నిర్వహించారు. వివిధ రకాలుగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ విభాగం ప్రధానోపాధ్యాయులు వి.మాధవి, నువ్వల శ్రీనివాసులు, ధనలక్ష్మి, కె.లక్ష్మి, చంద్రమోహన్, సాజిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పరిశోధనలు రావాలి

**వైవియూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**



కడప ఏప్రిల్ 20(మనం న్యూస్) విశ్వవిద్యాలయంలో జరిగే పరిశోధనలు నాణ్యమైనవిగా ఉండాలని ఇందులో ఎలాంటి రాజీ అక్కర్లేదని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం లోని అన్ని విభాగాల డీన్లు, 29 శాఖల అధిపతులతో ఆయన తన చాంబర్లో సోమవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ వై వి యు అంటే నాణ్యత ప్రమాణాలకు పెట్టింది పేరుగా ఉందని అదే తీరు కొనసాగించాలని తెలిపారు. ప్రతి రీసెర్చ్ స్కాలర్ హాజరు తప్పనిసరి అని, స్వయం, ఎన్.పి.టి.ఇ.ఎల్ కోర్సు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అలానే రీసెర్చ్ మెథడాలజీ క్లాసులకు హాజరు కావాలని, అలా కాని పక్షంలో పీహెచ్డీ రద్దుకు కూడా వెనుకాడవద్దని స్పష్టం చేశారు. పీహెచ్డీ పూర్తి చేసిన వారు బోధనా రంగంలోకి అడుగిడుతారు కాబట్టి వారికి బోధనా పద్ధతులు, బోధన విధానాలు, విద్య సాంకేతికత, ఎడ్యుకేషన్ ఫిలాసఫీ బోధించాల్సి ఉందని అందుకు తగ్గట్టు సిలబస్ ప్రిపేర్ చేయాలని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగానికి, హెడ్ లకు సూచించారు. మే నెలలో ప్రారంభించే రీసెర్చ్ మెథడాలజీ తరగతులకు ప్రతి రీసెర్చ్ స్కాలర్ హాజరయ్యేలా చూడాలని తెలిపారు. రాసి కంటే వాసి ముఖ్యమని, నాణ్యత ప్రమాణాలే వైవియూకు బలమన్నారు. వేసవిలో కూడా విశ్వవిద్యాలయంలో పరిశోధనలు కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రవేశాలు, నాణ్యమైన క్లాస్ రూమ్ టీచింగ్, సమయపాలన వంటి అంశాలపై చర్చించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. జనగణనలో భాగంగా కుటుంబం వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే విధానంపై జనగణన మాస్టర్ ట్రైనర్లు ఆచార్య బాయినేని శ్రీనివాసులు, డాక్టర్ సుదర్శన్ రెడ్డి అవగాహన కల్పించారు.సమావేశంలో డీన్లు, హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.


# వీరబల్లిలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు




వీరబల్లి (మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు వేడుకలను రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో వీరబల్లి మండల కేంద్రంలో సోమవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.

మొదట స్థానిక హరిహరాదుల దేవస్థానంలో చంద్రబాబు గారి పేరిట పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం అయినది. అనంతరం బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు యం.బానుగోపాల్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన జీవితాన్ని తెలుగు జాతికి ,తెలుగు నేలకు అంకితం ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వై .రెడ్డప్పరెడ్డి, నాగ సుబ్బయ్య నాయుడు, రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, క్లస్టర్ కో కన్వీనర్ రమేష్ బాబు, బిజెపి సీనియర్ నాయకులు నరేంద్ర గౌడ్, భాస్కర్ రాజు, ధర్మారెడ్డి, దుర్గం ఆంజనేయులు, ప్రసాద్ రాజు,గుదే నాగార్జున, సిద్ధిరాజు, తుమ్మల రమేష్, ఈశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్ యాదవ్, వెంకటరమణ, విజయ భాస్కర్, నాగప్ప నాయుడు, బాలరాజు, రామ్మోహన్, పవన్ కళ్యాణ్, వినయ్ ,వీరాంజనేయులు, నరసింహులు, వెంకటరమణ, శివ ,రవి, రమణ, సుబ్బరామ,ఖమ్రుద్దీన్, లోకనాద, భూమ వారపు రాంమోహన్, రెడ్డయపురం రవీంద్ర, జోక లక్ష్మణ్ణ,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధిష్టానం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కి షోకాజ్ నోటీస్ ఇచ్చారంట.?:మాజీ ఎమ్మెల్యే రచమల్లు



ప్రొద్దుటూరు ఏప్రిల్ 20 మనం న్యూస్ : మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇన్ని రోజుల నుండి విజయమ్మను గౌరవించని లోకేష్, ప్రస్తుతం కేవలం జగన్ కు ఆమెకు మధ్య వున్న అంతరం మరింత పెంచాలని ఈ శుభాకాంక్షల ట్వీట్ చేశారని వివరించారు. కాగా గతంలో విజయమ్మను అవమానించిన వారు, ఆమెను ఏకవచనం తో పిలిచిన వారు నేడు ఇంత గౌరవం చూపడం రాజకీయ దురుద్దేశ్యం కాదా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తల్లికి కానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లికి కానీ ఎటువంటి జన్మదిన శుభాకాంక్షలు తెలపలేదని గుర్తు చేశారు. జగన్ తల్లిని, చెల్లిని గౌరవించే టిడిపి వారు ఆయన సతీమణి భారతమ్మ ను మాత్రం అక్రమ కేసులో ఇరికించాలని చూడటం సరి కాదన్నారు. అదేవిధంగా నీతి నిజాయితీకి మారు పేరుగా చెప్పుకునే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కి ఇటీవల అధిష్టానం ఆయన కుమారుని అక్రమాల గురించి, ఆయన కుమారుడు వందల కోట్ల రూపాయలు విలువైన భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారు.. ప్రభుత్వ కార్యకలాపాలలో భాగస్వామ్యం కావడం గురించి, ప్రజా దర్బార్ నిర్వహించకుండా ప్రజా సమస్యలు వదిలేయడం, నిజమైన టిడిపి కార్యకర్తలను విస్మరించడం పై షోకాజ్ నోటీసులు అందిన విషయం వాస్తవమో కాదో ప్రజలకు తెలపాలన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు.




# మా ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకో రాజమల్లు: టిడిపి నేతలు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 20 మనం న్యూస్ : ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి సోకాజు నోటీసుఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే రాచమల్లో ప్రసాదరెడ్డి నిరూపించాలని టీడీపీ నాయకులు శంకర్రావు, పగిడేల దస్తగిరి అన్నారు. సోమవారం స్థానిక స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తమ పార్టీ అంతర్గత విషయాలను ప్రస్తావించడం భావ్యం కాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తల్లిని, చెల్లిని మందలించినందుకు రాచమల్లును కూడా మందలించారని తమకు తెలిసిందని, కానీ తాము పార్టీ అంతర్గత విషయాలని తాము తెలపలేదని వివరించారు. 175 ఎమ్మెల్యే లలో అత్యంత నిజాయితీ పరులైన ఎమ్మెల్యే లలో నంద్యాల వరదరాజులరెడ్డి ఒకరని అధిష్టానం కితాబిచ్చిందని తెలిపారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మహిళలకు ఒక చెత్తో ఇంటి పట్టాలు, మరో చేత్తో తాళాలు ఇవ్వని పక్షంలో పోటీ చేయనని చెప్పి రాచమల్లు పోటీ చేసి ఓడిపోలేదా అన్నారు. గతంలో ఒక నాయకుని ఇంటిపై దాడి చేయించి కేసులు బనాయించి నేడు చీకటి స్నేహం చేయడం లేదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు వద్ద ఆస్తి, డబ్బు లేదనటం సరి కాదన్నారు. తమని ఈవీఎంలతో గెలిచామని చెబితే భవిష్యత్తులో కూడా గెలవడం తథ్యమని తెలిపారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20,(మనం న్యూస్): స్థానిక అగస్తేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నాయకులు నంద్యాల కొండారెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కెవి రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి దర్శనానంతరం ఆలయ చైర్మన్, ఆలయ ఈవో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల గురించి వివరిస్తూ పూర్తి ఆలయంలో వేసిన రంగుల గురించి చెప్పగా నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి ఆలయాన్ని సందర్శించి చాలా సంతోషపడ్డారు స్వయంగా ఎమ్మెల్యే ఆలయ అధికారులతో రంగులు వేయు వారితో పనులన్నీ బాగా చెయాలని సూచించారు. అలాగే వార్షిక బ్రహ్మోత్సవాలు చాలా ఘనంగా జరిగేలా తగు అన్ని ఏర్పాటుల గురించి అడిగి అన్ని జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి, యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షుడు రసూల్ గౌస్, నంద్యాల మల్లిఖార్జున రెడ్డి, పాలకమండలి సభ్యులు బాబు, నాగరాజు, మార్తల రఘునాథ్ రెడ్డి, చౌడూరు వీరుడు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రెండవసారి ఎన్నికైన సిహెచ్.చంద్రశేఖర్



రైల్వేకోడూరు, ఏప్రిల్ 20, మనం న్యూస్: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూని యన్స్, సిఐటియు 17 వ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 17 ,18 ,19 తేదీల్లో నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు జరిగిన మహాసభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ందుకు చంద్రశేఖర్, రాష్ట్ర కమిటీ కి అభినందనలు తెలిపారు. గత 16వ మహాసభ 2023 భీమవరంలో జరిగినప్పుడు రాష్ట్ర కౌన్సిల్కి తీసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు, నరసింహారావు రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఏవినాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తిరుపతి జిల్లా ఇన్చార్జి, కందారపు, మురళికి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. సిఐటియు అభివృద్ధి కోసం, ఉద్యోగులు, కార్మికులు, సమస్యలపై రాజలేని పోరాటం చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న సమస్యలపై, నియోజకవర్గంలో స్పందించి పనిచేస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, మంగంపేట, ఏపీఎండిసీ బరైటీస్ అరుదైన, ఖనిజాన్ని పాలకవర్గాలు, లాలూచీ విధానాలతో ఖనిజం అంతరిస్తున్న సందర్భంలో, సంస్థ పరిరక్షణ కోసం, ఉద్యోగ భద్రత కోసం, కార్మికులకు అండ గా నిలబడతామని తెలిపారు. పోరాడి సాధించుకున్న, కార్మిక చట్టాలను హక్కులను, నిలబెట్టుకునేందుకు, ఐక్యంగా పోరాడుతామని తెలిపారు.

# జేఈఈ మెయిన్స్ 2026లో ఆల్ ఇండియా ర్యాంక్ 80 సాధించిన ముక్కర సాకేత్



సిద్ధవటం ఏప్రిల్ 20(మనం న్యూస్) : సిద్ధవటం మండలానికి చెందిన ప్రతిభావంతుడు ముక్కర సాకేత్ జేఈఈ మెయిన్స్ 2026 పరీక్షలో అద్భుత ఫలితాన్ని సాధించాడు. ఆయన 99.997 శాతం పర్సంటైల్ సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 80ను దక్కించుకొని తన ప్రతిభను దేశవ్యాప్తంగా చాటుకున్నాడు. సాకేత్ ప్రాథమిక విద్యను శ్రీ భారతి హై స్కూల్, సిద్ధవటంలో అభ్యసించాడు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ, గురువుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగిన సాకేత్, ఈ విజయంతో పాఠశాలకు మరియు గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.